క్లుప్తంగా

డీసీసీ ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు



మన్ననూర్: అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు డీసీసీ ఉపాధ్యక్షుడిగా ఎంపిక య్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ సోమనియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, హరినారాయణ, మైబెల్లి, కృష్ణ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

ఉప్పునుంతల: మండల కేంద్రంలో మంగళవారం వంగూరు మండలం చింతపల్లికి చెందిన ప్రవీణ్‌రెడ్డి మద్యం బాటిళ్లు తరలిస్తూ పట్టుబడినట్లు ఏఎస్‌ఐ అంజయ్య తెలిపారు. అతని వద్ద నుంచి 12 బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

బీఎస్పీ ఇంటింటి ప్రచారం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ఎల్లూరు, మాధవరావు పేట గ్రామాల్లో మంగళవారం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గగనం శేఖరయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏనుగు గుర్తుకు ఓట వేయాలని అభ్యర్థించారు. బీఎస్పీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏకం కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బంకల దాస్, బాలకృష్ణ, సత్యానారాయణ, విష్ణు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన సర్పంచ్

కల్వకుర్తిరూరల్: మండలంలోని తోటపల్లి సర్పంచ్ రాజేష్‌రెడ్డి కొండారెడ్డిపల్లిలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అనీల్‌కుమార్, తదితరులు ఉన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం



తెలకపల్లి: మండలంలోని గోలగుండ గ్రామానికి చెందిన బాలమణికి పురిటినొప్పులు రావడంతో 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ గ్రామానికి చేరుకొని గర్భిణీ బాలమణిని వాహనంలో ఎక్కించుకొని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు అధికమయ్యాయి. దీంతో 108 వాహన సిబ్బంది ఈఎంటీ గణేష్, పైలెట్ రాముడు పర్యవేక్షణలో కాన్పు చేశారు. మహిళ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కోడేరు: మండల కేంద్రానికి చెందిన బొమ్మగళ్ల యాపచెట్టు బాలస్వామి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బీఎల్ఆర్ వ్యవస్థాపకుడు బూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కొన్ని నెలల కిందట అతని భార్య కూడా చనిపోవడంతో పిల్లలు అనాథలుగా మారారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో యాపచెట్టు లాలు, కొమ్ము దానయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యస్వామికి పూజలు



తెలకపల్లి: మండల కేంద్రంలో కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మంగళవారం సుబ్రమణ్యస్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమార్చన, షోడశోపచార పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పూజారి శ్రీకాంత్‌శర్మ పూజల యొక్క విశిష్టతను వివరించారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో కుమ్మరి మల్లయ్య కూతురు వివాహ వేడుకలకు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఉపసర్పంచ్ మశన్న, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగరాజు, ఎంపీటీసీ రేణుకనాగరాజు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, బాలమల్లయ్య పాల్గొన్నారు.



చారకొండ జూపల్లిలో



తెలకపల్లి గౌరారంలో



పెంట్లవెల్లి మండలం మంచాలకట్టలో

ఘనంగా దసరా వేడుకలు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా విజయదశమి వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామాలకు వెలుపల శమీ పూజలు నిర్వహించారు. జమ్మీ పత్రాలను ఒకరినొకరు ఇచ్చిపుచ్చుకొని పెద్దల దీవెనలు పొందారు. మహిళలు పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ లయబద్ధంగా ఆడారు. అనంతరం సమీప చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. పోలీస్‌స్టేషన్లలో ఆయుధ పూజ నిర్వహించారు. అచ్చంపేటలో ప్రభుత్వ విప్ బాలరాజు, డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ దసరా వేడుకల్లో పాల్గొన్నారు. రాత్రివేళ రావణ దహనం యువకుల కేరింతల మధ్య కొనసాగింది. గ్రామాల్లో కులమతాలకతీతంగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలుచోట్ల క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



అచ్చంపేట స్మృతీవనంలో దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు



అమ్రాబాద్ మండలం అమరేశ్వరాలయం ఎదుట రావణ దహనం



తాడూరు జమ్మి చెట్టు వద్ద గుమికూడిన జనం



వెల్దండలో



కల్వకుర్తిలో..



ఉప్పునుంతలలో



లింగాల రామాలయం ఎదుట



కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండంలో

విజేతలకు బహుమతులు ప్రదానం

మన్ననూర్: స్థానిక పీటీజీ ఆవరణలో వారం రోజులుగా అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. గెలుపొందిన జట్లకు అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి మన్ననూర్‌కు చెందిన ఫ్రెండ్స్ జట్టుకు రూ.15,000, ద్వితీయ బహుమతి స్థానికి జై భీమ్ వారియర్స్‌కు రూ: 10,000 నగదు బహుమతితో పాటు షీల్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చయ్య, వెంకటరమణ, శ్రీనివాసులు, దేవేందర్, పాండు, మధు, శోభ, సుజాత, క్రీడాకారులు ఉదయ్, శ్రీకాంత్, అజయ్, అరుణ్, అన్వేష్, యశ్వంత్, కుమార్, రాహుల్, తదిరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ అనురాధ

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లిలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

కొల్లాపూర్ రూరల్: మండలంలోని మాచినేనిపల్లి, కుడికిళ్ల గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి అందంగా అలంకరించారు. బతుమ్మల పాటలకు అనుగుణంగా మహిళలు నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. అనంతరం ఎత్తుకొని గ్రామాలలో ఊరేగింపుగా వెళ్లి చెరువులలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: అమెరికాలోని వర్జీనియాలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం వాషింగ్టన్ డీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ, దసరా సంబరాలు అంబరాన్నంటాయి. ఎన్ఆర్‌ఐలు బతుకమ్మను అందంగా తయారు చేసి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ మహిళలు గౌరమ్మను కొలుస్తూ తమ భక్తిని చాటారు. అలాగే రకరకాల తెలంగాణ వంటకాలను వడ్డించి దసరా పండుగ, బతుకమ్మ పండుగ ఆవశ్యకతను ఎన్ఆర్‌ఐలు వివరించారు. జమ్మిచెట్టుకు శమీపూజ నిర్వహించారు. పత్రిని పంచి పెట్టారు. కార్యక్రమానికి వర్జీనియా రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు, మంత్రులు పాల్గొని ఎన్ఆర్‌ఐలకు శుభాకాంక్షలు తెలిపారని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం మాజీ వైస్ ప్రెసిడెంట్, టీపీసీసీ ఎన్ఆర్‌ఐ సెల్ అడ్వైజరీ బోర్డు మెంబర్, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు అమరేందర్ రెడ్డి బొజ్జ తెలిపారు.



అచ్చంపేటలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బొజ్జ అమరేందర్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి: పట్టణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవికుమార్, దండు నర్సింహ, లక్ష్మయ్య, అశోక్‌రెడ్డి, బాలస్వామి, పర్వతాలు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి బాచారం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ ప్రతాప్‌గౌడ్

వలసల వెల్లువ



పెంట్లవెల్లిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జూపల్లి కృష్ణారావు



అచ్చంపేటలో కాంగ్రెస్‌లో చేరుతున్న కౌన్సిలర్ లావణ్య, మహిళలు

అచ్చంపేట రూరల్: మండలంలోని పులిజాల, నడింపల్లి, పట్టణంలోని 20వ వార్డులో డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ మండళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నడింపల్లిలో దేవెందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, అమరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శైలజ, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, రామనాథం, పరశురాములు, రాము తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఐదోవార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకురాలు లావణ్య మంగళవారం రాత్రి అమ్రాబాద్ జెడ్పీటీసీ సభ్యురాలు, డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ సతీమణి అనురాధ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆమెతో పాటు మహిళా సంఘం నాయకురాలు సత్యమ్మతో పాటు మహిళలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శారద, నాయకులు వెంకటేష్, శ్రీనివాసులు, సతీష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండలం మాధవస్వామినగర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 30 మంది బీఆర్ఎస్ నాయకులు, ఒక ఉప సర్పంచ్, వార్డు మెంబర్ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంగా కాంగ్రెస్ జెండాను ఎగురవేద్దామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీ బీఆర్ఎస్ అక్రమాలకు అడ్డుకట్ట వేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, సురేందర్, రామన్‌గౌడ్, మల్లయ్య, రాముడు, హరిప్రసాద్, సీక్‌లు పాల్గొన్నారు.

లింగాల: మండలానికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ అచ్చంపేట అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని 1, 17 వార్డులకు చెందిన పలువురు నాయకులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆయన పేర్కొన్నారు.

మొక్కజొన్న పంట ధ్వంసం



పంట పొలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ సురేష్

పెంట్లవెల్లి: నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లికి చెందిన బింగి నాగమ్మ, ఎల్లమ్మల మొక్కజొన్న పంటను మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సర్వేనంబర్ 657, 658లోని నాలుగు ఎకరాల భూమి తమదంటే తమదని బింగి నాగమ్మ, ఎల్లమ్మ, అదే గ్రామానికి చెందిన బోయ మల్లయ్య గొడవ పడి కోర్టు దాక వెళ్లారు. ఈ క్రమంలో నాగమ్మ, ఎల్లమ్మ మొక్కజొన్న పంట సాగు చేయగా, గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారు. దీంతో దాదాపు రూ.4లక్షల నష్టం వాటిల్లిందని, తమకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ సురేష్ పొలానికి చేరుకుని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎమ్మెల్యేను ఆదరించాలి



తెలకపల్లి: మండలంలోని గౌరెడ్డిపల్లిలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మర్రిజనార్దన్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిళ్లలో మంగళవారం స్థానిక ఎంపీటీసీ సభ్యుడు బిచ్చయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. నాయకులు వెంకటేశ్వరావు, లక్ష్మణ్‌రావు, బంగారయ్య, మొద్దు శ్రీను, రాముడు, వార్డు మెంబర్ మధు తదితరులు పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని కోమటికుంటకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో చేరారు. మంగళవారం అచ్చంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వారు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

తాడూరు: మండలంలోని ఐతోల్‌లో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు దాదాపు 80 మందికి పైగా ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి సమక్షంలో చేరారు.

ఎమ్మెల్యే పరామర్శ

కొల్లాపూర్: పట్టణంలోని 12వ వార్డుకు చెందిన మంగలి ఈదన్న సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఈదన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్ని విధాలా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, పట్టణ మాజీ ఉప సర్పంచ్ చంద్రశేఖరాచారి, కాంగ్రెస్ నాయకులు గుండ్రాతి కిరణ్‌తేజ గౌడ్‌లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

బల్మూర్: మండలంలోని జినుకుంట సర్పంచ్ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ అరుణ, మాజీ విండో చైర్మన్ విష్ణుమూర్తి, ప్రేమ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు

- మారుమూల గ్రామాల్లో రామచంద్రారెడ్డి నేత్ర వైద్యాలయం సేవలు
- 20లక్షల మందికిపైగా కంటి చికిత్స



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ నాగేశ్వరరావు



తూడుకుర్తి రామచంద్రారెడ్డి నేత్ర వైద్యాలయం

నాగర్‌కర్నూల్‌రూరల్: నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తిలోని కూచుకుళ్ల రామచంద్రారెడ్డి నేత్ర వైద్యాలయం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. మారుమూల గ్రామాల్లో ఉచితంగా వైద్యసేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామానికి చెందిన ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కృషితో 1998 అక్టోబర్ 24న ఈ ఆస్పత్రి ప్రారంభమైంది. నాటి నుంచి పేదలకు వివిధ రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తూ కంటి సమస్యలను దూరం చేస్తోంది.

పాతికేళ్లుగా పేదల సేవలో..

కూచకుళ్ల రామచంద్రారెడ్డి నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో పాతికేళ్లుగా పేదలకు సేవలు అందిస్తున్నారు. వివిధ రకాల కంటి పరీక్షలు చేయడంతో పాటు శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మెరుగైన కంటి వైద్యసేవలు అందుతుండటం పేదలకు వరంగా మారింది. ఓపీ విభాగంలో నామమాత్రపు ఫీజుతో 3,86,072 మంది ఆస్పత్రిలో చికిత్స చేయించుకోగా.. ఆస్పత్రి పరిధిలో 12 విజన్ కేంద్రాల ద్వారా మరో 4,లక్షల 25వేల మంది చికిత్స అందుకున్నారని ఆస్పత్రి వైద్యులు తెలిపారు. శస్త్ర చికిత్సల విషయానికి వస్తే 16,288 మంది ఉచితంగా వైద్యసేవలు పొందినట్లు వివరించారు.

కూచుకుళ్ల ముందుచూపుతో..

కూచుకుళ్ల రామచంద్రారెడ్డి ఆస్పత్రి సేవాభావానికి దామోదర్‌రెడ్డి ముందుచూపే కారణమని అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఆస్పత్రి ఏర్పాటుకు 10 ఎకరాల భూమిని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి నిర్వాహకులు అడిగితే ఏ మాత్రం సంకోచించకుండా భూదానం చేశారు. ఒక గజం భూమిని కూడా వదులుకోలేని వ్యక్తులు ఉన్న కాలంలో.. భావితరాలకు ఉపయోగపడుతుందన్న భావనతో తన భూమిని ఇచ్చి ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేసినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.

పేదలకు ఉచితంగా సేవలు

నాగర్‌కర్నూల్ క్రైం: మారుమూల గ్రామాల్లో ఎంతో మంది పేదలకు రామచంద్రారెడ్డి నేత్ర వైద్యాలయం ద్వారా ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ గుల్లపల్లి నాగేశ్వరరావు తెలిపారు. తూడుకుర్తి ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యాలయంలో మంగళవారం 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి సహకారంతో కంటి వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, వైద్య కేంద్రం ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ గర్గ్, సీబీఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సోనీ తామస్, డా.మధుకర్‌రెడ్డి, ఐ కేర్ డైరెక్టర్ రోహిత్ కన్నా, డా. మనోజ్‌కుమార్, డా. శ్రావ్యచౌదరి అడ్మినిస్ట్రేటర్ దేవిచందర్‌రావు పాల్గొన్నారు.

– ఎల్వీ ప్రసాద్, చైర్మన్ నాగేశ్వరరావు

ముగిసిన శరన్నవరాత్రోత్సవాలు



వెల్దండలో అమ్మవారిని నిమజ్జనానికి తరలిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



తాడూరులో

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శరన్నవరాత్రోత్సవాలు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కల్వకుర్తి పట్టణంలో వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని వెండి చీరతో అలంకరించారు. ట్రాక్టర్లపై అమ్మవారిని ఊరేగించి సమీప చెరువులలో నిమజ్జనం చేశారు. మహిళలు కోలాటాలు ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాములలో దుర్గామాతను బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, తదితరులు దర్శించుకున్నారు.



పెద్దకొత్తలపల్లి పెద్దకార్పాములలో దుర్గామాతను దర్శించుకున్న ఎల్లేని సుధాకర్‌రావు